క్లుప్తంగా

వరదరాజ స్వామికి ప్రత్యేక పూజలు



పెదపులివర్రు(భట్టిప్రోలు): పెదపులివర్రు గ్రామంలో కొలువైన భూనీళా సమేత వరద రాజస్వామి దేవాలయంలో రెండు రోజులుగా వైశాఖ శుద్ధ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. విశేష అభిషేకాలను అర్చక స్వాముల బృందం శాస్త్రయుక్తంగా చేయించింది. గ్రామానికి చెందిన యలవర్తి రాజేంద్ర, వాసవి దంపతులు స్వామివారికి రజత మకరణ తోరణాలు, ఉత్సవ మూర్తులకు రజత కిరీటాలు సమర్పించారు. దేవాలయ ఈఓ మేకా సాంబశివరావు, శివ, వైష్ణవాలయాల చైర్మన్‌లు కంతమనేని హరిప్రసాద్, జంపని అంజయ్య, గొర్రెపాటి హరిబాబు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



రేపల్లె రూరల్: వాసవి క్లబ్ మైత్రి కపుల్స్, వాసవి క్లబ్ వనిత సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలోని రింగురోడ్డు సెంటరులో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని క్లబ్ జోన్ చైర్మన్ కిషోర్ సోమవారం ప్రారంభించారు. మైత్రి కపుల్స్ అధ్యక్షుడు అన్నవరపు శ్రీనివాసరావు, వనిత అధ్యక్షురాలు నంబూరు లక్ష్మీసరిత, సభ్యులు పేర్ల ప్రసన్న, నంబురు సత్య ప్రసాద్, మద్ది పద్మజ, మద్ది నారాయణమూర్తి, బొలిశెట్టి కిషోర్, ఫణి, ధర్మేంద్ర, జయలక్ష్మి, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

పరీక్ష ఫీజు కట్టించుకోవాలని ధర్నా



రేపల్లె: హాజరు చాలలేదన్న నెపంతో విద్యార్థుల నుంచి పరీక్ష ఫీజు కట్టించుకోకపోవటం తగదని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్య అన్నారు. పట్టణంలోని ఏబీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరీక్ష ఫీజు కట్టించుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. విద్యార్థులకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఫేస్ అటెండెన్స్‌ను అమలు చేయాలని కోరారు. దాదాపు 50 మంది విద్యార్థుల నుంచి ఫీజు కట్టించుకోకుండా నిలిపివేయటం దారుణమన్నారు. విద్యార్థుల పట్ల ప్రిన్సిపల్ నియంత ధోరణి అవలంభిస్తున్నారని, తన వైఖరిని మార్చుకోవాలని డిమాండ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రేపల్లె పట్టణ కార్యదర్శి సూర్య ప్రకాష్, నాయకులు సతీష్ కుమార్ వెంకటేష్ అమర్దీప్, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.

అర్హులకు సంక్షేమ పథకాలు అందాలి



భట్టిప్రోలు: ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరవేసే క్రమంలో వీవోఏలు కీలక పాత్ర పోషించాలని ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి పేర్కొన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎస్ఆర్ఎల్ఎం-ఎల్‌వోకే ఓఎస్ యాప్‌పై వీవోఏలు, సీసీలకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఏపీఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ యాప్ ప్రాధాన్యతను వివరించారు. ప్రతి సభ్యురాలు సంఘం, గ్రామ సంఘం, మండల సమాఖ్య ప్రాథమిక సమాచారం యునివర్సల్ యాప్‌లో భద్రపరచాలనే ఉద్దేశంతో ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో రేపల్లె క్లస్టర్ ఎల్‌సీ కోటేశ్వరరావు, హౌసింగ్ ఏఈ రావూరి సౌమ్య, టెక్నికల్ అసిస్టెంట్ సుధీర్, డీపీఎం ప్రమీలారాణి(చేయూత) పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో సత్తాచాటిన అభిషేక్



పిట్టలవానిపాలెం: పిట్టలవానిపాలెం గ్రామానికి చెందిన గుండుబోయిన అంజిరెడ్డి, కోటి సూర్యప్రభ కుమారుడు అభిషేక్ వీరేంద్రరెడ్డి జేఈఈ మెయిన్స్‌లో 99.66 శాతం సాధించి సత్తా చాటాడు. విద్యార్థిని పలువురు అభినందించారు.

గ్రామ సర్పంచ్‌ల నిరసన

బాపట్ల(వేమూరు): గ్రామ పంచాయతీలకు రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు విడదల చేయాలని గ్రామ సర్పంచ్‌ల రాష్ట్ర కార్యదర్శి క్రిష్ణ మోహన్ డిమాండ్ చేశారు. బాపట్ల జిల్లా కార్యాలయం వద్ద ఈ మేరకు నిరసన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ రంజిత్ బాషాకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వుయ్యూరి అప్పి రెడ్డి, కొంతి శ్రీనివాసరరావు, దాది వెంకట లక్ష్మీ రాజ్యం, బి.అనిల్ కుమార్, కూచిపూడి రత్నకుమారి పాల్గొన్నారు.

కన్నీటి వాన..



భట్టిప్రోలులో తడిచిన మొక్కజొన్నను తరలిస్తున్న వ్యవసాయ కూలీలు

- భారీ వర్షంతో పంటలకు తీవ్ర నష్టం
- ఆరబోసిన పసుపు, మొక్కజొన్న కల్లాల్లో వర్షపు నీరు
- తడిచి పనికిరాకుండా పోయిన బట్టీల్లోని పచ్చి ఇటుకలు
- కల్లాల నుంచి సురక్షిత ప్రాంతాలకు పంట తరలింపు

భట్టిప్రోలు/చెరుకుపల్లి/కొల్లూరు: వాతావరణ అనూహ్య మార్పులతో సోమవారం తెల్లవారుజాము నుంచి భట్టిప్రోలు, చెరుకుపల్లి, కొల్లూరు మండలాల్లో వర్షాలు కురిశాయి. భట్టిప్రోలులో 32.6 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు ఇన్‌చార్జ్ సహాయ గణాంకాధికారి కొండలరావు తెలిపారు. అలాగే రేపల్లెలో 56.2, నగరంలో 30.6, నిజాంపట్నంలో 21.4, చెరుకుపల్లిలో 20.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. కృష్ణా నది పరీవాహక లంక గ్రామాల్లో కల్లాల్లో ఆరబోసిన పసుపు, మొక్కజొన్న పంట వర్షానికి తడిచిపోయింది. వర్షం నేపథ్యంలో విద్యుత్ సిబ్బంది ముందస్తు జాగ్రత్తలో భాగంగా విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. దీంతో ప్రజలు ఒకింత ఇబ్బందులు పడ్డారు. ఇక రైతులు పంట దిగుబడిని పట్టలు కప్పి కాపాడుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఈదురు గాలులకు లంక గ్రామాల్లోని అరటి, కంద, కూరగాయలు, తమలపాకు, మునగ పంటలకు కొంత మేర నష్టం వాటిల్లింది. మామిడి, సపోట తోటల్లో పక్వానికొచ్చిన కాయలు నేల రాలాయి. మరో రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతవరణ శాఖ హెచ్చరికలతో రైతులు మరింత అప్రమత్తమయ్యారు.

ఇటుకల పరిశ్రమకు నష్టం..

అకాల వర్షం కారణంగా కొల్లూరులో ఇటుక పరిశ్రమకు తీవ్ర నష్టం ఏర్పడింది. చివరి దశకు చేరుకున్న పచ్చి ఇటుకలు తడిచి, మట్టి అయ్యాయి. మండలంలోని రైతులు 70 శాతం మొక్కజొన్న, జొన్న పంటల నూర్పిడి పూర్తి చేశారు. పెసర్లంక, కొల్లూరు, గాజుల్లంక, ఆవులవారిపాలెం, దోనేపూడి, తోకలవారిపాలెం, తిప్పలకట్ట, పోతార్లంక పరిధిలోని ఇటుకల పరిశ్రమపై వర్ష ప్రభావం తీవ్రంగా పడింది. సుమారు 70 లక్షల వరకు పచ్చి ఇటుక తడిచిపోవడంతో రూ.1.20 కోట్ల వరకు నష్టం వాటిల్లిందని ఇటుక పరిశ్రమ నిర్వాహకులు వాపోతున్నారు. రహదారులు జలమయం అయ్యాయి. లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి.



పెసర్లంకలో పసుపు ఆరబోసిన కల్లాంలో నీరు



ఆరేపల్లిలో వేరుశనగ పంటపై కప్పిన పట్టలు



చెరుకుపల్లిలో రహదారి జలమయం

తెల్లవారక ముందే పింఛన్ల పంపిణీ



కొల్లూరులో వృద్ధురాలికి పింఛను నగదు అందజేస్తున్న వలంటీర్



శ్రీరాములుకు పింఛన్ నగదు అందచేస్తున్న సర్పంచ్ వెంకటేశ్వరమ్మ

భట్టిప్రోలు: తెల్లవారక ముందే మండలంలోని 12 సచివాలయాల పరిధిలోని వలంటీర్లు సోమవారం పింఛన్ నగదు పంపిణీ చేశారు. ఉదయం 5 గంటల నుంచే గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు వర్షాన్ని కూడా లెక్క చేయకుండా లబ్ధిదారులకు నగదు అందజేశారు. ఉదయం 11 గంటలకే దాదాపుగా పింఛన్ల పంపిణీ పూర్తయ్యింది. కొందరు పింఛన్‌దారుల ఇంటి వద్ద లేకపోవడంతో వారు ఉన్న చోటుకి వెళ్లి..మరీ పింఛన్ నగదును వలంటీర్లు ఇచ్చారు. మండలంలో మొత్తం 8,243 లబ్ధిదారులకు సాయంత్రానికి 6,548 మందికి (79.44%) శాతం నగదు పంపిణీ చేసినట్లు ఎంపీడీవో గుమ్మా చంద్రశేఖరరావు తెలిపారు. పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు.

కొల్లూరులో..

కొల్లూరు: కొల్లూరులో 8,840 మంది లబ్ధిదారులకు రూ.2.43 కోట్ల పింఛన్ నగదు పంపిణీ చేయాల్సి ఉండగా.. మొదటి రోజే 87 శాతం పంపిణీ పూర్తిచేసినట్లు అధికారులు వెల్లడించారు.

డయాలసిస్ పేషెంట్‌కు ఫించన్..

కోనేటిపురం(భట్టిప్రోలు): డయాలసిస్ పేషెంట్‌కు చికిత్స నిర్వహించిన రెండు నెలలకే ఫించన్ మంజూరు కావడంతో ఆ కుటుంబం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపింది. కోనేటిపురానికి చెందిన గుర్రం శ్రీరాములు కిడ్నీ సంబంధిత వ్యాధితో కొంతకాలంగా బాధపడుతున్నాడు. కుటుంబ సభ్యులు అప్పు చేసి చికిత్స చేయిస్తున్నారు. సర్పంచ్ మోర్ల వెంకటేశ్వరమ్మ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వైఎస్సార్ పింఛను కానుక కింద రూ.10వేలు ఫించన్ మంజూరయ్యేలా కృషి చేశారు. శ్రీరాములుకు మంజూరైన ఫించన్ నగదును సోమవారం సర్పంచ్ వెంకటేశ్వరమ్మ అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మోర్ల శ్రీనివాసరావు(నాని), పంచాయతీ కార్యదర్శి అడిగోపుల చిన వెంకటేష్‌బాబు, వాకా ఏడుకొండలు,మల్లోలు నాగబాబు, మోర్ల కోటేశ్వరరావు ఉన్నారు.

వర్షంలోనూ పింఛన్ల పంపిణీ

వెల్లబాడు(వేమూరు): గ్రామ వలంటీర్లు వర్షాన్ని కూడా లెక్క చేయకుండా సోమవారం పింఛన్లు పంపిణీ చేశారు. వెల్లబాడు గ్రామ వలంటీర్ యల్లబాటి మోహన్ సోమవారం గొడుగు వేసుకొని పింఛన్లు పంపిణీ చేశారు.

ఆకట్టుకున్న ఎక్స్‌పో

బాపట్ల అర్బన్: బాపట్ల మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం వారటెక్ - 2023 కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పోస్టల్ ప్రజెంటేషన్, పేపర్ ప్రజెంటేషన్, ప్రాజెక్ట్ ఎక్స్‌పో నిర్వహించారు. కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల సీఎస్ఈ విభాగం నుంచి డాక్టర్ పీఎస్‌వీ వాచస్పతి, వి.నవీన్, ఈసీఈ విభాగం నుంచి సీహెచ్ నాగరాజు, ఈఎస్ అండ్ ఐ విభాగం నుంచి జీవీ లక్ష్మి పాల్గొన్నారు. కార్యక్రమంలో విద్యార్థినులు పలు ఆధునిక రోబోటిక్స్, కోడింగ్, సైబర్ సెక్యూరిటీ ప్రాజెక్టు నమూనాలు ప్రదర్శించారు. గెలుపొందిన విద్యార్థినులకు సర్టిఫికెట్స్, బహుమతులు ప్రదానం చేశారు. బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షుడు ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ అందరూ దేశాభివృద్ధి కోసం పాటుపడాలని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీనివాసరావు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థినికి సర్టిఫికెట్ అందజేస్తున్న డాక్టర్ వాచస్పతి

డీఎస్పీ శ్రీనివాసరావు సేవలు అభినందనీయం

బాపట్ల: బాపట్ల డీఎస్పీగా పని చేసి బదిలీపై వెళ్తున్న ఎ.శ్రీనివాసరావును అర్బన్ బ్యాంకు వైస్ చైర్మన్ సరాలశెట్టి ప్రకాశరావు సోమవారం సన్మానించారు. బాపట్లలో మూడేళ్లకు పైగా డీఎస్పీగా పని చేసి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకున్నారని పేర్కొన్నారు. సన్మానించిన వారిలో బుర్లె అనిల్‌కుమార్ ఉన్నారు.



డీఎస్పీని సన్మానిస్తున్న సరాలశెట్టి

వైభవంగా వార్షికోత్సవాలు

చెరుకుపల్లి: చెరుకుపల్లిలోని సాయిబాబా మందిరం 27వ వార్షికోత్సవాలు సోమవారం అత్యంత వైభంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ప్రధానార్చకులు మల్లెల కృష్ణమూర్తి పర్యవేక్షణలో వేదపండితుల మత్రోచ్ఛరణలు, మంగళ వాయిద్యాల నడుమ కలశ స్థాపన, విఘ్నేశ్వర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం మారిశెట్టి జ్ఞానమణి కుమార్ ఆధ్వర్యంలో శ్రీసాయి భజన మండలి అర్ధ ఏకాహం జరిగింది. నంది అవార్డు గ్రహీత మొగలిపువ్వు సుబ్బయ్యతో బాలనాగమ్మ నాటకంలోని మాయల పకీరు - సంఘ సీను సన్నివేశం నిర్వహించారు. మారిశెట్టి ఇందిరా సాయి జ్యోతిరామ్, సాంబశివరావు దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు రావూరి ఆంజనేయులు, దివి రాంబాబు, మునగాల సాయిబాబు, గొడవర్తి మల్లికాకార్జునరావు పాల్గొన్నారు.

ప్రతిష్ఠా మహోత్సవాలు ప్రారంభం

చెరుకుపల్లి: గుళ్లపల్లి గ్రామంలోని శ్రీ గంగాంబికా సమేత ఆనందీశ్వరస్వామి దేవాలయం నూతన జీవ ధ్వజ, ఆలయ శిఖర ప్రతిష్ఠా, మహాకుంభాభిషేక మహోత్సవం సోమవారం శాస్త్రోక్తంగా ప్రారంభమైంది. ఆలయ ప్రధానార్చకులు ప్రయాగ రాంబాబు శర్మ ఆధ్వర్యంలో వేదపండితులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ శాశ్వత ధర్మకర్త పొన్నపల్లి సత్యనారాయణ, కమిటీ చైర్మన్ ఓగిరాల వీరాస్వామి, సభ్యులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ సమాఖ్య కార్యవర్గ ప్రమాణస్వీకారం



ఎలక్షన్ అధికారులను సన్మానిస్తున్న బ్రాహ్మణ సమాఖ్య సభ్యులు

బాపట్ల అర్బన్: భావపురి బ్రాహ్మణ సమాఖ్య నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణస్వీకారం శంకర విద్యాలయ ప్రాంగణంలోని గాయత్రీ మాత సన్నిధిలో సోమవారం జరిగింది. ఎలక్షన్ అధికారులుగా ఓగేటి శ్రీనివాస శర్మ, బుజగేంద్ర మౌళి, అచ్యుతుని చలపతిరావు వ్యవహరించారు. వీరిని ఘనంగా సన్మానించారు. భావపురి బ్రాహ్మణ సమాఖ్య సభ్యులకు అధ్యక్షుడు నిభానపుడి శ్రీహరి ప్రకాష్ అభినందనలు తెలిపారు. సమాఖ్య కార్యక్రమాల గురించి కార్యదర్శి సోమరాజు శ్రీనివాస్ సభ్యులకు వివరించారు. ఉపాధ్యక్షుడు బొడ్డుపల్లి నారాయణ, కొలను మోహన్ శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ నల్లూరి రాఘవాచార్యులు, కార్యవర్గ సభ్యులు, కోశాధికారి పూసపాటి శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఉద్యోగాలు పొందిన విద్యార్థులకు అభినందన

రేపల్లె రూరల్: వృత్తి విద్యా కోర్సులతో విద్యార్థులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని డీఎస్పీ మురళీకృష్ణ పేర్కొన్నారు. ఉద్యోగాలు పొందిన రేపల్లె ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ఐదుగురుని సోమవారం ఆయన అభినందించారు. కళాశాలలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. అనంతరం ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు నియామక పత్రాలు అందజేశారు. కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ చంద్రశేఖర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న డీఎస్పీ మురళీకృష్ణ

ఉపాధి పనులు ప్రారంభం

భట్టిప్రోలు: సర్పంచ్ దారా రవి కిరణ్మయి సోమవారం ఉపాధి హామీ పథకం కూలీలతో కలసి భట్టిప్రోలు-పెదపులివర్రు రహదారి మార్గంలో పూడికతీత పనులను ప్రారంభించారు. ఉపాధి కూలీలకు వసతులు కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్‌లకు సూచించారు.

డేటా ఎంట్రీ యాప్‌పై అవగాహన కల్పించాలి

కర్లపాలెం: గ్రామ వీవోఏలు, ఎస్ఆర్‌వో లోకోస్ యాప్‌పై అవగాహన పెంచుకోవాలని ఎంపీడీఓ రాంబాబు తెలిపారు. కర్లపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో వీవోఏలకు డేటా ఎంట్రీ యాప్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ కేశవ నారాయణరావు మాట్లాడుతూ గ్రామ సమైఖ్య సంఘాల అభివృద్ధి కోసమే కేంద్ర ప్రభుత్వం ఎస్ఆర్‌వో లోకోస్ యాప్‌ను రూపొందించిందన్నారు. ఏపీఎం శ్రీనివాసులురెడ్డి, ఈవోపీఆర్డీ ఎ.ఎలీషాబాబు, మండల సమైఖ్య అధ్యక్షురాలు సీహెచ్ ధనలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, సీసీలు పూర్ణచంద్రరావు, శివకోటేశ్వరరావు, లక్ష్మీ సోమేశ్వరి, వీవోఏలు పాల్గొన్నారు.

'స్పందన'ను సద్వినియోగం చేసుకోవాలి

నగరం: స్పందన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఎం.శ్రీనివాసరావు పేర్కొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో ఆయన పాల్గొని, అర్జీలు స్వీకరించారు. పెదమట్లపూడి గ్రామానికి చెందిన రైతు భూ సర్వే కోసం అర్జీని అందించినట్లు వెల్లడించారు.

రెపరెపలాడిన అరుణ పతాకం



సీఐటీయూ జెండా ఆవిష్కరిస్తున్న మజుందార్



సమావేశంలో మాట్లాడుతున్న ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి మేకల ప్రసాద్



అమృతలూరులో జెండాను ఆవిష్కరిస్తున్న సీపీఎం నేత అగస్టీన్



పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఒంటెద్దు బండ్ల యూనియన్ నాయకులు

ఘనంగా మే డే వేడుకలు

రేపల్లె: పట్టణంలో వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అరుణ పతాకాన్ని ఎగురవేశారు. పట్టణంలో వివిధ ప్రాంతాలలో సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే వేడుకలను నిర్వహించారు. వివిధ రైస్ మిల్లులు వద్ద నిర్వహించిన మేడే వేడుకల్లో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ మణిలాల్ పాల్గొని, పతాకాన్ని ఆవిష్కరించారు. సీఐటీయూ, వివిధ కార్మిక సంఘాల నాయకులు కె.ఝాన్సీ, కె.రమేష్ బాబు, జె.ధర్మరాజు, వై.కిషోర్, కె.సాయిప్రసాద్, ఎం.రామకృష్ణ, ఆశీర్వాదం, డి.శ్రీనివాసరావు, అగస్టిన్ పాల్గొన్నారు. మేడే స్ఫూర్తితో కార్మికులు ఐక్య పోరాటాలకి సిద్ధం కావాలని ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు పి.నాగాంజనేయులు, సీపీఐ రేపల్లె ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీలు పిలుపునిచ్చారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ విజయ సారథి ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు తులసి సాగర్ రైల్వే స్టేషన్ వద్ద యూనియన్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ తెనాలి డివిజన్ నాయకురాలు నాగ మల్లేశ్వరమ్మ, గొట్టుముక్కల శ్రీమన్నారాయణ, వేమూరు నియోజకవర్గ కార్యదర్శి బందారు శ్రీనివాసరావు, డి.లక్ష్మి, వీరరాఘవయ్య, శ్రీనివాసరావు, శివ పాల్గొన్నారు.

బాపట్ల అర్బన్: పట్టణ కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పట్టణంలోని పెయింటర్స్ కాలనీలో మే డే వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. సీనియర్ కార్పెంటర్‌లు షేక్ హనీఫ్, పుప్పల ప్రసాద్‌ను ఘనంగా సన్మానించారు. అధ్యక్షుడు దేవిరెడ్డి సుబ్బారావు, ఉపాధ్యక్షుడు బిల్లా చిన్న, సెక్రటరీ తామరపల్లి మల్లికార్జునరావు, జాయింట్ సెక్రెటరీ తగరపు శ్రీను, ట్రెజరర్ కొలసాని నాగరాజు, సభ్యులు పాల్గొన్నారు.

కర్లపాలెం: వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జేబీ శ్రీధర్ మే డే సందర్భంగా సోమవారం కార్మికుల ఆధ్వర్యంలో కర్లపాలెం తహసీల్దార్ కార్యాలయం వద్దనున్న స్తూపానికి ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. బస్టాండ్ ఆవరణలో ట్రక్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో డ్రైవర్లు, తిరుమల థియేటర్ వద్ద యూరియా ముఠా కార్మికులు, యాజలిలో రిక్షా కార్మికులు, కర్లపాలెం పంచాయతీ వద్ద పారిశుద్ధ్య కార్మికులు, కర్లపాలెం సెంటర్‌లో ముఠా కార్మికులు, రిక్షా, ఆటో డ్రైవర్లు భవన నిర్మాణ కార్మికులు ఏఐటీయూసీ జండాను ఆవిష్కరించారు. కార్మిక నాయకులు ఎస్కే కరిముల్లా, సింగరకొండ, నన్నమూరి శ్రీనివాసరావు, ఎం.అశోక్, పిట్టు కాసులరెడ్డి, అక్కల నాగిరెడ్డి, తాడికొండ గాంధీ, షంషుద్దీన్ పాల్గొన్నారు.

బాపట్ల అర్బన్: ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా బాపట్ల పట్టణంలోని పలు ప్రాంతాల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమాల్లో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ మజుందార్ పాల్గొని, మాట్లాడారు. పాత బస్టాండ్ నుంచి ప్రారంభమైన ర్యాలీ కొత్త బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం, రైల్వేస్టేషన్ మీదుగా తిరిగి పాత బస్టాండ్‌కు చేరుకుంది. ర్యాలీలో అంగన్‌వాడీలు, ఆటో వర్కర్స్, హమాలీలు, ఆర్టీసీ తదితర రంగాల నుంచి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సీహెచ్ గంగయ్య, పట్టణ నాయకుడు జై.శామ్యూల్, బుచ్చిరాజు, శ్రీనివాసరావు, నిరంజన్ లక్ష్మణ్, బాబు పాల్గొన్నారు.

పిట్టలవానిపాలెం: చందోలు, ఖాజీపాలెం గ్రామాల్లో సోమవారం కార్మిక దినోత్సవాన్ని సీఐటీయూ ఆధ్వర్యంలో ఆటో యూనియన్, పలు కార్మిక సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకుడు శరత్‌బాబు కార్మికులకు ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆల్ ఇండియా యూనియన్ బ్యాంకు అధ్యక్షుడు మెండు మహేంద్ర భాస్కర్‌రావు, చందోలు ఆటో యూనియన్ అధ్యక్షుడు హుస్సేన్, యూనియన్ నాయకులు అనిల్, అన్సార్, హఫీజ్, కరిముల్లా, మీర్జాబేగ్ పాల్గొన్నారు. కార్మికులు వెంకటేశ్వర్లు, వేము చినప్రసాద్ మే డే సందర్భంగా ఖాజీపాలెంలోని వృద్ధులు, వితంతువులు, దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులకు బియ్యం, నిత్యావసర వస్తువులు, కూరగాయలు పంపిణీ చేశారు. మద్దాల డేవిడ్ హనీఫ్, నత్తల సునీల్, మహాలక్ష్మి ఉన్నారు.

నగరం: సీఐటీయూ జిల్లా కార్యదర్శి చిక్కాల మణిలాల్ నగరంలో సోమవారం ముఠా, రిక్షా, ఆటో కార్మికుల ఆధ్వర్యంలో నిర్వహించిన మే డే వేడుకల్లో పాల్గొన్నారు. జెండాను ఆవిష్కరించారు. ముఠా వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు మరియదాసు, నాయకులు సుబ్రమణ్యం, రాంబాబు పాల్గొన్నారు.

చెరుకుపల్లి: కార్మిక దినోత్సవం సందర్భంగా సోమవారం బస్టాండ్ సెంటర్‌లో కార్మిక జెండాను మండల కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కారంకి రాజశేఖర్ ఎగురవేశారు. ఐలాండ్ సెంటర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కార్పెంటర్స్ అసోసియేషన్ వేమూరు నియోజకవర్గ అధ్యక్షుడు కోడూరు వెంకటేశ్వరరావు, నాయకులు రాజశేఖర్, కాశేషా, సతీష్‌కుమార్, వెంకటేశ్వరరావు, రమేష్ పాల్గొన్నారు.

ఐక్యతతోనే హక్కుల సాధన

బాపట్ల: ప్రపంచ కార్మిక దినోత్సవం మే డేను బాపట్ల నియోజకవర్గంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఆర్టీసీ, వ్యవసాయ కళాశాల, కొత్తబస్టాండ్, పాతబస్టాండ్ ఆటో స్టాండ్ సీడీపీఓ కార్యాలయం, ఎలక్ట్రికల్ ఆఫీసు, సీఐటీయూ ఆధ్వర్యంలో జెండాలను ఆవిష్కరించారు. పాతబస్టాండ్‌లోని ఆటోకార్మికుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండాను సీఐ పి.కృష్ణయ్య ఆవిష్కరించారు. పసుపులేటి శివ, యూనియన్ నాయకులు పాల్గొన్నారు. ఉద్యమాలతోనే కార్మికులు హక్కులను సాధించుకోగలమని సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల ప్రసాద్ పేర్కొన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో పట్టణంలోని వ్యవసాయ కళాశాలలో టైంస్కేల్ ఎంప్లాయీస్ యూనియన్, జమ్ములపాలెం ఆర్వోబీ వద్ద, రైల్వేస్టేషన్ సమీపంలో ఆటో యూనియన్, ఆర్టీసీ గ్యారేజీ, కొత్త బస్టాండ్ వద్ద సీఐటీయూ నాయకులు జెండాలను ఆవిష్కరించారు. నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు, వై.భాస్కరరావు, రంగయ్య పాల్గొన్నారు.

భట్టిప్రోలు: గ్రామ పంచాయతీ, ప్రజా సంఘాల కార్యాలయంలో సీఐటీయూ నాయకుడు జి.సుధాకర్ మే డే జెండాను ఆవిష్కరించారు.

వేమూరు: జంపని గ్రామంలో సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. నాయకుడు బొనిగల అగష్టిన్, జి.పుల్లారావు, బుల్లబ్బాయి, చందు వేమూరి శరాబంది పాల్గొన్నారు.